ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 09.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో గోదావరి నది ప్రవహిస్తున్న బాసర నుంచి భద్రాచలం వరకు ఎకో టూరిజం కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

2. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తించి ప్రత్యేక శిక్షణనిచ్చి వారిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు సీఎం కప్ క్రీడలు దోహదపడతాయని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

3. ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపొద్దని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ పంపిణీ సంస్థలకు సూచించారు.

4. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేని HT పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు.

**సీఎం ఎకో టూరిజం**

రాష్ట్రంలో గోదావరి నది ప్రవహిస్తున్న బాసర నుంచి భద్రాచలం వరకు ఎకో టూరిజం కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. 2027లో గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో.... అందుకు తగిన విధంగా ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇటీవల రాష్ట్రంలో కొత్తగా పోస్టింగ్ లు పొందిన ఐఎఫ్ఎస్ అధికారులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన అధికారులు తప్పనిసరిగా తెలుగు భాషను నేర్చుకోవాలని , అలా చేస్తే ప్రజలతో మరింత సాన్నిహిత్యం ఏర్పడడంతో పాటు గౌరవ మర్యాదలు కూడా పెరుగుతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అడవుల పరిరక్షణ , పర్యావరణ సంరక్షణకు పటిష్టమైన చర్యలు చేపట్టి , భవిష్యత్ తరాలకు సంపదగా అడవులను కాపాడాల్సిన బాధ్యత అటవీ శాఖపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

DESK

**పొన్నం ప్రభాకర్**

గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను వెలికి తీసి , వారికి శిక్షణ ఇచ్చి వారిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను ప్రారంభించిందని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈరోజు ఆయన సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులకు ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని అన్నారు. విద్యార్థులకు చదువుతో

పాటు ఆటల పట్ల ఆసక్తి ఉండాలని , ప్రతిభ కలిగిన అందరికీ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని చెప్పారు. ప్రపంచంలో , దేశంలో అనేక క్రీడల్లో అవార్డులు తీసుకొని కీర్తి పొందిన వారు అంతా గ్రామీణ స్థాయి నుండి వచ్చిన వారే అని మంత్రి అన్నారు.

పిటిసి, సిద్దిపేట

**సీఎం కప్ మెదక్**

మెదక్ లో జరిగిన సీఎం కప్ ర్యాలీ టార్చ్ ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సి.యం కప్ టార్చ్ ర్యాలీ ప్రధాన లక్ష్యం గ్రామీణ ప్రాంతాల యువతను క్రీడల వైపు ఆకర్షించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటేలా ప్రోత్సహించడమేనని తెలిపారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సీఎం కప్ క్రీడా కార్యక్రమాలు పటిష్టంగా నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు.

పిటిసి, మెదక్

**సీఎం కప్ - నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సి.యం కప్ టార్చ్ ర్యాలీని స్థానిక శాసనసభ్యుడు రాజేష్ రెడ్డి , కలెక్టర్ బాదావత్ సంతోష్

తో కలిసి టార్చిని వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...

బైట్ ... నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

పిటిసి, నాగర్ కర్నూల్

**సీఎం కప్**

సీఎం కప్ రెండవ ఎడిషన్ పోటీల క్రీడజ్యోతి ర్యాలీని ఆసిఫాబాద్ జిల్లా యువజన క్రీడల అధికారి అశ్వక్ అహ్మద్ ఈరోజు ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కపర్ రెండవ ఎడిషన్ పోటీల వివరాలను తెలిపారు. 44 క్రీడాంశాలలో పోటీలు జరుగుతాయని , అసిఫాబాద్ జిల్లాలోని విద్యార్థులు , యువత పెద్ద ఎత్తున క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

PTC, ASFBD

**మంత్రుల శంకుస్థాపన**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో బాలికల వసతి గృహం, సీసీ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు శంకుస్థాపన చేశారు. అనంతరం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు పాల్గొన్నారు.

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**VBG RAM G సిరిసిల్ల జిల్లా**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ చాలా సంతోషకరమైన విషయమని , రాజన్న సిరిసిల్ల జిల్లా , చందుర్తి మండలం, మల్యాల గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి, దురిశెట్టి రాజ్ కుమార్ చెప్పారు. VBG RAM G పథకం గురించి ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**BYTE ... దురిశెట్టి రాజ్ కుమార్**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**భట్టి విక్రమార్క**

ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపొద్దని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యుత్ పంపిణీ సంస్థలకు సూచించారు. డిస్కంల ఆర్థిక లోటుపై ప్రభుత్వం సరైన నిర్ణ యం తీసుకుంటుందని ఆయన తెలిపారు. దీంతో పంపిణీ సంస్థలు తమ వార్షిక ఆదాయ , అవసర నివేదికల్లో విద్యుత్ చార్జీల భారం లేకుండానే విద్యుత్ నియంత్రణ మండలికి తమ ప్రతిపాదనలు అందించాయి.

DESK

**తుమ్మల**

కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని HT పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సరిహద్దుల్లో టాస్క్ ఫోర్స్ టీమ్ లు ఏర్పాటు చేసి.... అనుమతిలేని పత్తి విత్తనాలు రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని

ఆయన అన్నారు. రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి ఆదేశించారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం HT పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని తుమ్మల ఆగ్రహం వ్యక్తం చేశారు. దళారులు నిషేధిత విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర , గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు.

DESK

**ఆపరేషస్ స్మైల్ మహబూబాబాద్**

ఆపరేషన్ స్మైల్ 12 కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో బాల కార్మికులను, తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారిని వారి స్వంత ప్రదేశాలకు చేర్చడం, చదివించడం చేస్తున్నామని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ నాగమణి చెప్పారు. జిల్లాలో అమలవుతన్న స్మైల్ 12 కార్యక్రమం గురించి ఆకాశవాణికి వివరిస్తూ...

బైట్ : నాగవాణి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్.. మహబూబాబాద్ జిల్లా

పి.టి.సి. మహబూబాబాద్ జిల్లా

**సంక్రాంతి ట్రాఫిక్ సూచనలు...**

సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై కల్వర్టులు , వంతెనలు నిర్మాణంలో ఉన్నందున కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు ఉన్నాయని వాటిని గమనిస్తూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. సూర్యాపేట జిల్లాలోని జాతీయ రహదారిపై పర్యటించిన ఎస్పీ నరసింహ ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. గుంటూరు వైపు వెళ్లే వాహనాలకు నల్గొండ మీదుగా మిర్యాలగూడ , దామరచర్ల వైపు ట్రాఫిక్ మళ్లించడం జరిగిందని - ఖమ్మం వెళ్లే ప్రయాణికులు నకిరేకల్, శాలిగౌరారం, మరిపెడ బంగ్లా ఖమ్మం మీదుగా వెళ్లాలని ఆ మార్గంలో ఇబ్బందులు ఏర్పడితే టేకుమట్ల మీదుగా ఖమ్మంకు వెళ్లే ఏర్పాట్లు చేశామని ఎస్పీ తెలిపారు.

పిటిసి, నల్గొండ

**రోడ్ సేఫ్టీ**

రోడ్డు నిబంధనలు పాటించి యువకులు వాహనాలు నడపాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఈరోజు ఆయన నాగర్ కర్నూల్ లో నిర్వహించిన అవగాహన ర్యాలీలో స్థానిక శాసనసభ్యుడు రాజేష్ రెడ్డితో కలిసి హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. రోడ్డు భద్రతా అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని కలెక్టర్ అన్నారు.

పీటీసీ, నాగర్ కర్నూల్

**రోడ్డు భద్రత ఆసిఫాబాద్**

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆసిఫాబాద్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆర్టీసీని ప్రమాదాల రహిత ప్రయాణంగా రూపొందించడంలో డ్రైవర్ల పాత్ర ఎంతో ఉందని కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసి డిపో మేనేజర్ రాజశేఖర్ అన్నారు.

పిటిసి, ఆసిఫాబాద్

**రోడ్డు ప్రమాదం నల్గొండ**

నల్గోండ జిల్లా మిర్యాలగూడ బైపాస్ వద్ద ఈ తెల్ల వారు ఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మరణించారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. బైపాస్ మలుపు వద్ద సిమెంట్ ట్యాంకర్ టర్న్ అవుతుండగా.. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ లోడ్‌తో వెళ్తున్న డీసీఎం వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో డీసీఎంలో ఉన్న టైల్స్ అన్నీ అందులో ఉన్న కూలీలపై పడటంతో ముగ్గురు కూలీలు అక్కడికక్కడే మరణించారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

PTC, NLG

**కోల్డ్ వేవ్స్**

రాష్ట్రంలో రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. శీతల గాలులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణిలో నిన్న రాత్రి 6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. జిల్లాలోని 5 మండలాల్లో 10 డిగ్రీల కంటే తక్కువ గాను , 10 మండలాల్లో 12 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రత తక్కువైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావ్ పేట మండలం, గజసింగవరంలో నిన్న రాత్రి 9.1 అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ఉత్తరాది శీతల గాలుల కారణంగా మరో నాలుగు రోజుల పాటు చలి తీవ్రత పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

పిటిసి, ఆసిఫాబాద్, సిరిసిల్ల

**నీటి సరఫరా బంద్**

హైదరాబాద్ నగరానికి సరఫరా అవుతున్న రెండో దశ కృష్ణా జలాల పైపు లైన్ల మరమ్మత్తుల కారణంగా హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతాలలోరేపు ఉదయం ఆరు గంటల నుంచి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు 36 గంటల పాటు మంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది.

DESK

**జీహెచ్ఎంసీ**

నగరంలో భవన అనుమతి గడువు ముగిసినప్పటికీ అనుమతించిన ప్లాన్ల ప్రకారమే నిర్మాణం పూర్తిచేసిన నాన్ హైరైజ్ భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీకి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిన్న మార్గదర్శకాలను విడుదల చేసింది. భవన అనుమతులు పొంది , గడువు లోపల ఆక్యుపెన్సీ

సర్టిఫికెట్ పొందలేకపోయినప్పటికీ అనుమతించిన ప్లాన్ల మేరకు నిర్మాణం పూర్తి చేసిన భవనాలకు ఈ మార్గదర్శకాలు వర్తిస్తాయని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ తెలిపారు.

DESK

**గంజాయి స్వాధీనం**

శంషాబాద్ విమానాశ్రయంలో 14 కిలోల గంజాయిని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఖతార్ నుంచి వచ్చిన విమానంలో 14 కిలోల హైడ్రోఫోనిక్ గంజాయిని అధికారులు పట్టుకున్నారు. దీని విలువ 14 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

DESK